




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

బుధవారం 16 జూలై 2025


# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

## : జిల్లా కలెక్టర్...హైమావతి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ జిల్లాలోని కోహెడ మండలంలోని పర్యటన ఏర్పాట్ల గూర్చి మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ రెవెన్యూ, పోలీస్, జిల్లా అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ హైమావతి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం అన్ని సౌకర్యాలు, రోడ్డు మార్గం లో అయితే హైదరాబాద్ నుండి బస్వాపూర్ మీదుగా వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని, హెలిప్యాడ్ కోసం కోహెడ మండలం సోషల్ వెల్ఫేర్ గురుకులం లోని మైదానం లో తాత్కాలిక హెలిప్యాడ్ ఏర్పాటు చెయ్యాలని అర్ అండ్ బి అధికారులకు తెలిపారు. సభావేదిక ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, బందోబస్తు, మంచినీరు, గవర్నర్ కు అందించే భోజనం తదితర ఏర్పాట్లను పర్యవేక్షించాలని, రోడ్డు వెంట శానిటేషన్ చేయించి బ్లీచింగ్ చేయించాలని, సిబ్బంది కొరకు డ్యూటీ పాస్ లను, లబ్దిదారుల కొరకు ప్రత్యేక పాసులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్య లేకుండా ముందుగానే పర్యవేక్షించి కొరత లేకుండా చూడాలని విద్యుత్ అధికారులు ఏర్పాట్లపై నివేదికను అందించాలని, అవసరమైన వాహనాల కొరకు ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను, వివిపి ల కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని, హెల్త్ క్యాంపు ఏర్పాటు చెయ్యాలని వైద్య ఆరోగ్య శాఖ, సౌండ్ సిస్టమ్ డివై ఈఈ, జర్నలిస్ట్ గ్యాలరీ మరియు ప్రెస్ కవరేజ్ చెయ్యాలని డిపిఆర్ఓ కీ తెలిపారు. సభాప్రాంగణం మరియు చుట్టూ ప్రక్కల వీవీఐపీ వచ్చే మార్గం లో ఎస్కార్ట్ సౌకర్యం తో పటిష్ట భద్రత ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. అందరూ అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి గవర్నర్ పర్యటనను విజయవంతం చెయ్యాలని తెలిపారు. అనంతరం బస్వాపూర్ గ్రామంలో మెగా ప్లాంటేషన్ లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమం ఉండే అవకాశం ఉన్నందున ఏర్పాట్లు చేయాలని హార్టికల్చర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సుభాష్ చంద్రబోస్, ఆర్డీఓ రామ్మూర్తి, ఏసిపి రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ ఎస్ ఏ వెంకట్ రెడ్డి, డి పి ఓ దేవకీ దేవి, డి ఎచ్ ఓ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి

- మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి

మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన

: జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య






మిగతా 4లో

# ఐదేళ్ల హామీ.. తొమ్మిదేళ్ల నిశ్శబ్దం... టీఆర్ఎస్ పాలన



మిగతా 5లో

- ✔ అలియాబాద్ తొగర్ పల్లి పరిధిలో అసైన్మెంట్ భూముల వ్యవహారం
- ✔ కొండాపూర్ మండలంలోని అలియాబాద్ తొగర్ పల్లి
- ✔ శివారులో ఇళ్ల స్థలాల కోసం 2014కి ముందు కాంగ్రెస్
- ✔ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు
- ✔ టీఆర్ఎస్ పాలనలో మూలనపడ్డాయి

: మాజీ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి

# సూర్య కథనానికి అధికారుల స్పందన

- వెంచర్ నిర్వాహకులకు రెండవ నోటీసు జారీ



సూర్య

11 Jul 2025 - Page 1

పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ నిర్మాణాలు



కొండాపూర్ మేజర్ న్యూస్ : "పూర్తి అనుమతులు లేకుండానే వెంచర్ నిర్మాణాలు" అనే శీర్షికతో ఈనెల 11న ప్రచురితమైన సూర్య కథనానికి అధికారులు స్పందించారు. వెంచర్ ప్రదేశానికి తాసిల్దార్ అశోక్, ఆర్ఐ, ఇరిగేషన్ ఏఈ, ఎంపీడీఓ, సర్వేయర్, మనసాన్ పల్లి. ముని దేవుని పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. విచారణ అనంతరం వెంచర్ నిర్వాహకులకు రెండవ నోటీసు జారీ చేసినట్లు ఎం పీ ఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, సంబంధిత సర్వే నంబర్లపై పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి, అక్కడ ప్రభుత్వ భూమి ఉందా లేదా, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరుగుతున్నాయా అనే అంశాలపై విస్తృతంగా విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఆపదలో ఆదుకుంటూ ఆపద్బాంధవుడిగా అనంత్ రెడ్డి

## - విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి - 25 వేల ఆర్థిక సహాయం



కొండాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకున్న విషాదకర ఘటన ప్రజలను కుదిపేసింది. గ్రామానికి చెందిన చాకలి మానేయ (వయసు 46) మరియు ఆయన కుమారుడు వెంకటేశం (వయసు 22) ఇద్దరూ విద్యుత్ షాక్ కు గురై ప్రాణాలు కోల్పోయారు.

బి ఆర్ ఎస్ యువ నాయకుడు పద మటి అనంత్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు "ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ శాఖ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలి" అని అధికారులు వెంటనే స్పందించాలంటూ సూచించారు.

పదిమందికి ఆదర్శంగా – అనంత్ రెడ్డి సేవా పయనం సామాన్య రైతు కుటుంబానికి చెందిన అనంత్ రెడ్డి, గత 10 సంవత్సరాలుగా మండల పరిధిలో పలు గ్రామాల్లో తన సేవా కార్యక్రమాలతో ఆపద్బాంధవుడిగా నిలుస్తున్నారు. తనవంతు సహకారం అందిస్తూ సేవలు కొనసాగుతున్నారు.

ఇలాంటి నాయకులు ఉండాలి – ప్రజల ఆకాంక్ష

అనంత్ రెడ్డి నిరంతర సేవా దృక్పథం ప్రజల్లో ప్రేరణను కలిగిస్తుంది. ఎవరికైనా ఆపద వచ్చినపుడు ముందుకు వచ్చి సాయపడే వ్యక్తి సమాజానికి ఎంతో అవసరం. "ఇలాంటి నిస్వార్థ సేవా మనోభావాలు అందరికీ ఆదర్శంగా నిలవాలి" అంటూ గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

# హత్య చేసిన వారిని కఠినమైన శిక్ష విధించాలి: దళిత సంఘాల డిమాండ్



కొల్చారం మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రమైన, గుల్షన్ క్లబ్, మంగళవారం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ, సోమవారం రోజు, రాత్రి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, మరిల్లి అనిల్ పై తుపాకులతో దాడి చేసి హత్య చేసిన వారిని, కఠినంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు, 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో, దళితులపై దాడులు జరుగుతున్నాయి, ఈ దేశంలో దళితులుగా పుట్టడమే నేరమాని, ప్రశ్నించారు, దేశంలో ఇంత పెద్ద చట్టాలు ఉన్నప్పటికీ కూడా దళితులకు రక్షణ లేకుండా పోతుందని వారన్నారు, అనిల్ ను, హత్య చేసిన వారిని, తక్షణమే పట్టుకొని, తీరమైన శిక్ష విధించాలని కోరుతున్నాం, లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేయవలసి ఉంటుందని వారు డిమాండ్ చేస్తున్నమన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, జంగర్ల గోవర్ధన్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆస్త్రగల్ల బాల్రాజ్, BJS వ్యవస్థాపక అధ్యక్షులు, గొషికే, యోహాన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు, గడ్డం ప్రభాకర్, టిఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బంగరిగల్ల, దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, అరికెల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ హవేలీ ఘణపుర్, మండల అధ్యక్షులు, ఏం సంజీవులు, రవి, రాజు, పుర్ర మహేష్, ఉషన్ గల్ల, బాబయ్య, నాయకులు, శ్రీనివాస్, ప్రవీణ్, జాన్, ప్రతాప్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో చేనేత హస్తకళ మేళ ప్రదర్శనలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డి ఫంక్షన్లో చేనేత హస్తకళ మేళా ప్రదర్శన మరియు అమ్మకాలు ఈనెల 12 నుండి ప్రారంభమయ్యాయి. 23వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఇందులో ప్రధానంగా చేనేత వస్త్రములు హస్తకళ వస్తువులతోపాటు పలు రకాల వస్తువులు అమ్మకం చేయడం జరుగుతుంది. పోచంపల్లి మంగళగిరి ఉప్పాడ గద్వాల్ పట్టు సారీస్, డోర్ మాట్స్ కార్పెట్స్ దుప్పట్లు, జైపూర్ బెడ్ షీట్స్ మీరాట్ బెడ్ షీట్స్ ఖాదీ వస్తువులు మొదలైన వస్తువులు, డ్రెస్ మెటీరియల్స్ లతోపాటు కొండపల్లి చెక్క బొమ్మలు పట్టి కొప్పాక, వన్ గ్రామ్ గోల్డ్ జ్యూవెలరీ ఐటమ్స్, జ్యూట్ బ్యాగులు లెదర్ బ్యాగులు పూజ వస్తువులు తదితర వస్తువులు కళాకారులచే నేరుగా అమ్మకం చేయడం జరుగుతుంది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతకు చేయూతనివ్వండి హస్త కలలను ప్రోత్సహించండి అంటూ నిర్వాహకుడు రామచంద్రం తెలిపారు.



# తూప్రాన్,చేగుంట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనమహెూత్సవం

## జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ వెంకటయ్య , మండల పశువైద్య అధికారి డాక్టర్ లక్ష్మి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం నాగులపల్లి శివారులో తూప్రాన్,చేగుంట లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో బ్రహ్మంగారి మఠం దేవాలయం ఆవరణలో మొక్కలు నాటి వనమహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్.వెంకయ్య, తూప్రాన్ మండల పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ శ్రీ, లయన్స్ క్లబ్ ఇంటర్ నేషనల్ 320 డి డిస్ట్రిక్ట్ వెటర్నరీ సెక్రటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి, జోన్ చైర్మన్ లయన్ సుఖేందర్, తూప్రాన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ డాక్టర్ ప్రదీప్ సింహా, చేగుంట లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రటరీ లయన్ నాగరాజ్, లయన్ నరసింహ రెడ్డి, తూప్రాన్ ఆర్ట్ అండ్ స్మార్ట్ ప్లే స్కూల్ యాజమాని సైనతు హుసేన్, ఎల్.ఎస్.ఎ రమేష్, పశువైద్య సిబ్బంది చిరంజీవి, రామస్వామి, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దళిత నేత అనిల్ దారుణ హత్య

## -వెంటాడి వేటాడిన హంతకులు?
## -రియల్ ఎస్టేట్ కక్షలు కారణమా?
## -స్పాట్లో దొరికిన 4 బులెట్.





కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో దారుణం చోటుచేసుకుంది కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారెల్లి అనిల్ కుమార్ (29) అనిల్ సోమవారం రోజున గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ మీటింగ్ నిమిత్తం వెళ్లి తిరిగి ప్రయాణం చేస్తున్న తరు ణంలో అనిల్ వెంట ఉన్న ఇతర కాంగ్రెస్ నాయకులు ఒక్కొక్కరిగా కార్లో నుంచి దిగి వెళ్లిపోయారు హైదరాబాద్ నుంచి కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ పరిధిలో దుండగులు అనిల్ ని ఒక్కసారిగా గన్ తో కాల్చి చంపారు దీంతో భయానికి గురైన అనిల్ కార్ పక్కనే ఉన్న డివైడర్ కి ఢీకొనడంతో గాయాలు అయినట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేశారు గాయాలేనా అనిల్ ని సంగాయిపేట పెట్రోల్ బంక్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మెదక్ లోని కేర్ ఆస్పత్రికి తరలించారు అక్కడినుండి మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ అనిల్ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు అనిల్ చేతికి బుల్లెట్ గాయాలు అయినట్లు డాక్టర్లు పోలీస్ అధికారులకు తెలిపారు దాంతో కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ మెదక్ సిఐ రాజశేఖర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిసరాలు పరిశీలించి ఘటన స్థలంలో ఉన్నటువంటి బులెట్ లను సేకరించారు కాంగ్రెస్ యువనేత మారెల్లి అనిల్ చనిపోయిన విషయాన్ని పైతర రంగంపేట సంగయ్యపేట గ్రామస్తులు దిగ్భ్రాంతికి లోనైగారు ఘటన స్థలానికి చేరుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కొల్చారం మండలం అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను గమనించారు.

# ఆధారాలు సేకరిస్తున్న ఎస్పి శ్రీనివాస్ రావు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కుల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన మారెల్లి అనిల్ కుమార్(29) కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు మరియు ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సోమవారం కాంగ్రెస్ పార్టీ సమావేశానికి గాంధీభవన్ వెళ్లి వస్తున్న తరుణంలో కొల్చారం మండలం వరిగుంతం గ్రామ శివారులో గుర్తుతెలియని దుండగులు అనిల్ నీ కాల్చి చంపినట్లు స్థానికులు తెలిపారు ఘటన స్థలంలో నాలుగు బుల్లెట్లు పోలీసులుసేకరించినట్లు తెలుస్తుంది మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాస్ రావు ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులను పట్టుకొని చర్యలు చేపడతామని పూర్తి వివరాలు సేకరిస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యాన పంటలతో రైతులకు లాభాలు



సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్: ఉద్యాన పంటలతో రైతులకు లాభాలు ఉన్నాయని మండల ఉద్యాన శాఖ అధికారి కౌసల్య తెలిపారు. మంగళవారం సిద్ధిపేట రూరల్ మండలంలోని వేంకటాపూర్, చిన్నగుండావెల్లి గ్రామాలలోని అల్లం, క్యాబేజీ, వంకాయ, చిక్కుడు జాతి కూరగాయల తోటలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో సాగు చెయ్యడం ద్వారా వచ్చే లాభాలు రైతులకు వివరించారు. రైతులు ఏం ఐ డి హెచ్ పథకం ద్వారా వచ్చే మల్చింగ్ కవరు సబ్సిడీ ని వినియోగించుకోవాలని చెప్పారు. వర్షాకాలం లో ఆరుతడి పంటలలో కలుపు మొక్కల బెడద తగ్గించటానికి మొక్క ఎదుగుదల పెంచటానికి మల్చింగ్ చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. కాకర సొర తీగజాతి పంటలు పందిరి సాగు ద్వారా మంచి లాభాలు పొందవచ్చని సూచించారు. ప్రతి రైతు ప్రభుత్వ పథకాలు సద్వినియం చేసుకోవాలని తెలిపారు.

# బీసీల మహా ధర్నాకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు సదాశివపేట మండలంలోని ముఖ్య నాయకులు బీసీ మహాధర్నాను విజయవంతం చేయడానికి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సదాశివపేట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు చేసే విషయంలో రేవంత్ రెడ్డి ఆడుతున్న కొత్త నాటకాన్ని బిసి మేధావులు బిసి కులాల వారందరూ గ్రహించాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేస్తామని బీసీలను మభ్యపెట్టడం మానుకోవాలని పార్లమెంటులో రాహుల్ గాంధీ చేత ఒత్తిడి చేసి బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పించి నిజాయితీ చాటుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల అంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎక్స్ ఎంపీటీసీ పెద్ద గొల్ల సత్యనారాయణ, ఎంపీటీసీ సంతోష్, మాజీ ఎంపిటిసి శివకుమార్, మండల సీనియర్ నాయకులు యాద గౌడ్,



రైతు సమన్వయ కమిటీ రాజు గౌడ్, మాజీ గ్రామ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గడ్డమీది సత్యనారాయణ, మండల టిఆర్ఎస్ యువత అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ గౌర్రె కాపరుల సంఘం డైరెక్టర్ నగేష్, బాపూజీ, సంతోష్ గౌడ్, విద్యార్థి విభాగం మండల జనరల్ సెక్రెటరీ అక్షయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనిల్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

రామాయంపేట మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సబ్ స్టేషన్ సమీపంలో పైతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత అనిల్ దారుణ హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనిల్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పేరు తెచ్చుకున్న అతని మరణం దళిత జాతికి తీరని లోటు అని అతని హత్య చేసిన దుండగులను ఎంతటి వారైనా పోలీసులు కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అవసరమనుకుంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కఠినంగా



వ్యవహరించాలని జిల్లా ఎస్పీ ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గొల్లకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు సమర్పణ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని గొల్లకేరి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాలను ఘనంగా నిర్వహించారు. 108 బోనాలతో మహిళలు ఊరేగింపుగా దుర్గమ్మ మందిరం వరకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి చింతా అరుణ, కమిషనర్ ఉమా, మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, పట్టణ పద్మశాలి గౌరవ అధ్యక్షులు అంబటి విశ్వనాథం, చిల్వర్ రవి, గొల్ల కేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జరి ఆంజనేయులు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా ఆనంద్, కార్యదర్శి చింత శేఖర్, కార్యవర్గ సభ్యులు వెంకటాపురం నాగేష్, ఉపాధ్యక్షులు నర్సింలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# వాన దేవుడా కరుణించవా... నీటి బిందెలతో మహిళల బతుకమ్మ ఆట



మద్దూర్/మేజర్ న్యూస్: వాన దేవుడా కరుణించవా అంటూ వర్షాల కోసం మద్దూరు మండల కేంద్రంలో మహిళలు మంగళవారం నీటి బిందెలతో బతుకమ్మ ఆడారు. గత నెల రోజులుగా వరుణ దేవుడు ముఖం చాటేయడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన చెందిన గ్రామ మహిళలు బిందెలలో నీళ్లు తీసుకువచ్చి గ్రామంలోని ప్రధాన కూడలి లో బిందెలు పెట్టి బిందెల చుట్టూ బతకమ్మలాడారు. వర్షాల కోసం వరుణ దేవుని పాటల రూపంలో వేడుకొంటూ బతుకమ్మ ఆడారు. వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని సాగు పనులు ముందుకు సాగడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశామని వర్షాలు రాకపోతే పంటలు ఎండిపోయి ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నట్లు వాపోయారు. పంటలు ఎండిపోతే దిగుబడి లేక తెచ్చిన అప్పులు కట్టలేక ఆత్మహత్యలే శరణ్యం అంటూ మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా శ్రీనివాస్ బాధ్యతలు



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కే శ్రీనివాస్ మంగళవారం బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం తమవంతగా కృషి చేస్తానని అన్నారు. కళాశాలలో నెలకొన్న సమస్యలపై ఉన్నత అధికార దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన విద్యా సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కళాశాల అభివృద్ధి కోసం అధ్యాపక బృందం ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని కోరారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపక బృందం నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్ నీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

**– దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి**

తోగుట మేజర్ న్యూస్.సీఎంఆర్ఎఫ్ అండగా . నిలుస్తుందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు,మంగళవారం రోజున మండలం కేంద్రమైన తోగుట PR గెస్ట్ హౌస్ లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను 11 మంది లబ్ధిదారులకు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, పాగాల కొండల్ రెడ్డి,Pacs డైరెక్టర్ నారాయణరెడ్డి, కొంగరి నర్సింలు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బూస నిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి, సిద్ది శ్రీనకర్ రెడ్డి, లింగాల కృష్ణ,తప్పెట సుధాకర్, రేపాక తిరుపతి, బ్రెంకల స్వామి, జీడిపల్లి స్వామి,కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదుకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



రామాయంపేట మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ లో జరిగే బీసీ ధర్నాకు నిజాంపేట మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలకు వెళ్లాల్సిందిగా ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తూ నేడు తలపెట్టిన ధర్నాకు విజయవంతం చేసేందుకు మా వంతు కృషిగా బయలుదేరుతున్నామన్నారు. రాజకీయాల కోసమే కాదు ఈ బీసీ పోరాటం విద్య ఉద్యోగాలలో కూడా 42 శాతం బీసీలకు అవకాశం కల్పించాలన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉన్నట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 42% చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక ఎన్నికలలోకి వెళ్లాలని లేనియెడల బీసీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్,అబ్దుల్ అజీజ్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుబ్బ రాజా గౌడ్,అంజా గౌడ్, వెంకట స్వామి గౌడ్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులో ప్రమాదం

**- 14 మందికి గాయాలు - రామచంద్రాపురంలో ఘటన**







రామచంద్రాపురం మేజర్ న్యూస్ : ఓవర్ లోడ్ కారణంగా లిఫ్ట్ ఒక్కసారిగా జారి పడడంతో అందులోని మహిళలలకు గాయాలయ్యాయి. రామచంద్రాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ముందున్న స్రవంతి సిల్క్స్ అనే బట్టల షాపును కాళీ చేస్తుండగా, అందులోనే మహిళ మరో కొత్త షాపును ప్రారంభించబోతున్నారు. ఈ క్రమంలో కొత్త షాపులోకి బట్టలు ప్యాకింగ్ చేసేందుకు 14మంది మహిళ వర్కర్లు అక్కడ పనికి వచ్చారు. పై ఫ్లోర్ లోని బట్టల గోడౌనుంచి కింది ఫ్లోర్ కు వస్తున్న క్రమంలో ఓవర్ లోడ్ అవ్వడం వల్ల లిఫ్ట్ ఒక్కసారిగా జారి పడింది. పింకీ అనే మహిళకు కాలు ఫ్రాక్చర్ అయింది. మిగతా మహిళలకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని దగ్గరలోని పనేషియా హాస్పిటల్ కు తరలించారు. పనికి వచ్చిన వారితో మాకు సంబంధం లేదని బట్టల షాపు యజమాని నిర్మల నిర్లక్ష్యంగా వ్యవహరించడం, గాయపడిన వారిని కనీసం హాస్పిటల్ కు తీసుకెళ్లే ప్రయత్నం చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్కువ ఎత్తులో నుంచి లిఫ్ట్ పడడం వల్ల ప్రమాద తీవ్రత తక్కువగా జరిగిందని, అదే రెండో ఫ్లోర్ నుంచి పడి ఉంటే ప్రాణనష్టం జరిగేదని, ఇలాంటి సంఘటనలపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# మొబైల్ ఫోను బాధితుడికి అప్పగించిన ఎస్ ఐ రాజేశ్




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన షేర్ల ప్రదీప్ గత సంవత్సరం తన మొబైల్ ఫోన్ ను గ్రామంలోనే మార్గమధ్యలో పోగొట్టుకున్నాడు.అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి బాధితుడు కి తన యొక్క ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ రాజేష్,పేర్కొన్నారు.ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటింగ్ ను ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా





టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్. టేక్మాల్ మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ మజార్ ఫోటో ఫన్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ త్రిశమ్మ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని వాటి ద్వారా మరో నలుగురికి ఉపాధి కలుగుతుందని సూచించారు అంతేకాకుండా రాజకీయాల్లో సైతం చురుగ్గా ఉంటూ ప్రజాక్షేత్రంలో నిరంతరం తపించే వ్యక్తిగా మజర్ చిన్న వయసులోనే జిల్లాస్థాయి పదవును పొందడం కూడా పదిమందికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు ఈ కార్యక్రమంలో. టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్. మాజీ జెడ్పిటిసి సరోజ .జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ మెదక్ జిల్లా ఆర్టిఏ నెంబర్ మల్లారెడ్డి . ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి జోగిపేట్ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ. కిషన్ రెడ్డి. కిషోర్ పాపయ్య. సేవాలాల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్. సిద్ధు. కిషన్ రెడ్డి. లక్ష్మణ్. పులి సత్యం. కిషోర్ విష్ణువర్ధన్ రెడ్డి. విట్టల్. మానేయ్య రవీందర్ రెడ్డి. సిద్ధూ. రాజకుమార్. శ్రీధర్ రెడ్డి. సందీప్. శివ గౌడ్. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతం చేయాలి

## మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలి
## మహిళా శిశు సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన ... జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి మేజ న్యూస్ ప్రతినిధి....సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అవగాహన పెంచుతూ సౌండ్ లైబ్రరీ వంటి వినూత్న కార్యక్రమాలపై సమీక్ష, అలాగే సఖి కేంద్రం ద్వారా మహిళల హక్కుల పరిరక్షణ, జిల్లా మహిళా సాధికారత ద్వారా జరుగుతున్న కార్యక్రమ సేవలు, నైతిక, న్యాయ సహాయ సేవలపై కార్యాచరణ ప్రణాళికలను పునః సమీక్షించారు. ఈ సందర్భముగా జిల్లా వ్యాప్తంగా ఐసిడిఎస్ ద్వారా పూర్వ ప్రాథమిక విద్య, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార సేవల అమలును సమీక్షించారు. అలాగే, మిషన్ వాత్సల్య పథకం ద్వారా పిల్లలకు ఇవ్వబడే స్పాన్సర్‌షిప్, దత్తత, బాలసదనాలు, శిశురక్షణ కేంద్రాల నిర్వహణపై వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రావీణ్య ... మాట్లాడుతూ జిల్లా మహిళ సాధికారత, సఖి కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయ సేవలు మరింత విస్తృతంగా చేయాలని సూచించారు. మిషన్ వాత్సల్య ద్వారా బాలల సంక్షేమం, దత్తత ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం, విద్య, ఆరోగ్య పరిరక్షణపై నిరంతర పర్యవేక్షణ జరపాలని పేర్కొన్నారు . దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్‌లకు అందుతున్న సేవలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ అధికారి లలిత కుమారి, సీడీపీఓలు చంద్రకళ, జయరామ్, ప్రియాంక, అంజమ్మ, సుజాత, డీసీపీఓ రత్నం, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సౌమ్య, జిల్లా మహిళ సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, సఖి కేంద్రం కోఆర్డినేటర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**● నాసిరకం ఆహార పదార్థాలు వండడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం. ● పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి ● హత్నూర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మండల కేంద్రమైన హత్నూర లోని గురుకుల పాఠశాలను సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గురుకుల పాఠశాల లోనీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వసతి భోజనం మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని వంటగది, స్టోర్ రూమ్ , డైనింగ్ హాల్ను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం నాసిరకంగా ఉండడంతో సంక్షేమ అధికారి మోహన్ నాయక్ పై అదనపు





కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం భోజనం నాణ్యత లోపించడం , గురుకుల పాఠశాల భవనం మరమ్మతులు చేపట్టకపోవడం పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన వస్తువులతో రుచికరమైన ఆహారాన్ని అందించాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సిబ్బందికి సూచించారు . వెంటనే గురుకుల పాఠశాల ఆవరణ పరిశుభ్రపరచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని , ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ ముఖ్యం : ఎస్ఐ శ్రీనివాస్




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు సైబర్ నేరాల పట్ల గజ్వేల్ షీటీం ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన చట్టాల గురించి,అపరిచితుల యొక్క ఫోన్ కాల్స్,సోషల్ మీడియాకు దూరంగా ఉంటే భవిష్యత్తు అంతా మంచిగా ఉంటుందని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం ముఖ్య బాధ్యత,చదువుకున్న సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి సాధించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వేధింపులుకు గురిచేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే 100 డయల్ కు లేదా సిద్దిపేట కమిషనరేట్ షీటీం నెంబర్ కు 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హేమలత ఉపాధ్యాయులు ఏఎస్ఐలు సువర్ణ జగదీశ్వర్ గజ్వేల్ షీ టీం హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి శ్యామల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించిన : వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇమాంబాద్ గ్రామంలో మంగళ వారం రోజున కిరాణా షాపులలో టీకొట్లలో మరియు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో పోలీస్ కమీషనర్ అనురాధ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక కార్యక్రమాలపై కమిషనర్ ఆరా



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాలు యధాతథంగా కొనసాగు తున్నాయి. స్వచ్ఛత పనులు జరుగుతున్న తీరును కమిషనర్ కిషన్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. స్థానిక మీది కుంట సమీపంలో పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న స్వచ్ఛత పనులను, పోచమ్మ దేవాలయం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా రోడ్డు పక్కన చెట్ల కొమ్మలు, పిచ్చి మొక్కలు గడ్డి మొక్కలను జెసిబి తో తొలగించే చర్యలు తీసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రణాళిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి, ఆర్ ఓ నర్సింలు,ఏఈ కిష్టయ్య, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల హామీ.. తొమ్మిదేళ్ల నిశ్శబ్దం... టీఆర్ఎస్ పాలన

✓ అలియాబాద్ తొగర్ పల్లి పరిధిలో అసైన్మెంట్ భూముల వ్యవహారం ✓ కొండాపూర్ మండలంలోని అలియాబాద్ తొగర్ పల్లి ✓ శివారులో ఇళ్ల స్థలాల కోసం 2014కి ముందు కాంగ్రెస్ ✓ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ✓ టీఆర్ఎస్ పాలనలో మూలనపడ్డాయి : మాజీ ఎంపీపీ పట్లోళ్ల మనోజ్ రెడ్డి

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలోని తొగరపల్లి అలియాబాద్ రెవెన్యూ శివారులోని 418 సర్వే నెంబరు నుండి 44 ఎకరాలు: కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పథకం కో కేటాయించారు 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందుగా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని కొండాపూర్ మండలం పరిధిలోని తొగర్ పల్లి ప్రాంతాల్లో 418 సర్వే నెంబర్‌లోని 44 ఎకరాల అసైన్డ్ భూములు సేకరించి, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించడమే కాక, పట్టాలు కూడా పంపిణీ చేసినట్లు మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి గుర్తు చేశారు.

**పట్టాలు రద్దు -ఎఫ్‌సీఐ గోదాములకు ప్రతిపాదనలు:** టీఆర్ఎస్ పాలనపై విమర్శలు అయితే, టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అప్పటివరకు ఇవ్వబడిన ఇళ్ల స్థలాల పట్టాలను రద్దు చేసి, నాటి స్థానిక ఎమ్మెల్యే ఎఫ్‌సీఐ గోదాముల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని, కానీ తొమ్మిది ఏళ్ల పాటు కాలయాపన చేసి ఒక్క అడుగు ముందుకు వేయలేదని ఆయన ఆరోపించారు.

ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులపై మౌనంగా ఉండి, ఇప్పుడు ప్రతిపక్షంలోనుంచి విమర్శలు చేయడం ఏమిటి?" అని ప్రశ్నించారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది: 8.20 ఎకరాలలో నిర్మాణాలు అర్ధాంతరంగా ఆగిపోయాయి అలియాబాద్ శివారులోని 29 సర్వే నంబర్లలోని 8 ఎకరాలు 20 గుంటల భూమిని టీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం సేకరించినప్పటికీ, నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనం నిరుపయోగంగా మారిందని మండిపడ్డారు.



**"రైతులకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదు?" – 9 ఏళ్ల పాలనపై చురకలు**

"నిరుపేదల ఇళ్ల స్థలాలను రద్దు చేసి, భూములు కోల్పోయిన రైతులకు పట్టాలు ఇవ్వకపోవడం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తిచేయకపోవడం, లబ్ధిదారులకు ఏమీ అందకపోవడం – ఇవన్నీ టీఆర్ఎస్ పాలన వైఫల్యానికి నిదర్శనాలు" అని మనోజ్ రెడ్డి విమర్శించారు.

**"నైతిక హక్కు లేని విమర్శలు చేస్తే ఎలా?" – మాజీ ఎంపీపీ ఫైర్**

"ప్రజాసంక్షేమం గురించి మరిచిపోయినవారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేయలేని పనులను, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించడం నైతిక హక్కుకూడా కాదు" అని మండిపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన : జిల్లా కలెక్టర్ హైమావతి







సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నాణ్యత ప్రమా ణాలు పాటిస్తూ ఇంటి నిర్మాణ పనులు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు.మంగళవారం రోజున సిద్ధిపేట ఐడిఓసి లోని సమావేశ మందిరంలో జనగాం నియోజక వర్గం పరిధిలోని జిల్లాలోని 4 మండలాల్లో దాదాపు 415 మంది లబ్ధి దారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను మండలాల వారీగా చేర్యాల 160, కొమురవెల్లి 84, దూల్ మిట్ట 76, మద్దూర్ 95 మొత్తం 415 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణి చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ..... అందరికీ సొంత ఇల్లు అనేది గౌరవ సూచికమని, ఈ సువర్ణ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోని, వచ్చే ముహూర్తం లోగా ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలి అన్నారు. నిర్మాణం కొరకు 60 గజాలు లోపు స్థలం ఉండాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేయాలన్నారు. ఇల్లు మంజూరు అయిన ఆర్థిక స్తోమత లేని నిరూపేద లబ్ధిదారులకు ఎస్.హెచ్.జి ల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఇసుక సమస్యలు తలెత్తకుండా స్థానిక మండలంలోని తహసీల్దార్, యంపిడిఓ ల ద్వారా 8 ట్రిప్పుల ఇసుక అనుమతులు ఉచితంగా ఇవ్వడం



జరుగుతుందని, నిర్మాణ స్థాయిని బట్టి లబ్ధిదారులకు స్లిప్ ఇచ్చిన రోజే ఇసుకను లబ్ధిదారులు కచ్చితంగా తెచ్చుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హౌసింగ్ పిడి దామోదర్ రావు, ఆయా మండలాల సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల కార్పొరేట్ వైద్యం

## వైద్యరంగంలో... విప్లవాత్మక మార్పులు చేపట్టిన సర్కార్ – ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న సీఎం రేవంత్ రెడ్డి





గజ్వేల్ మేజర్ న్యూస్ ని డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భ్రష్టు పట్టిన వైద్యరంగ%శీ%లో కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగానే గ్రామీణ వైద్యానికి పెద్దపీట వేస్తూ నిధులు వెచ్చిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మాతాశిశు ప్రభుత్వ ఆసుపత్రిలో ఇందిరా మహిళాశక్తి సంబరాల్లో భాగంగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత వైద్య ఆరోగ్యశిబిరం ఏర్పాటు చేయగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతుండగా, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పేదల వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తుండగా, రోగి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ముందుగా ఎల్ఓసిలు సైతం మంజూరి చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా సొంతంగా డబ్బులు వెచ్చించి వైద్య సేవలు పొందిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం చేస్తుండగా, ఇప్పటి వరకు సిద్దిపేట జిల్లాలో రూ 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు చెప్పారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో మరమ్మత్తులు, ఖాళీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, స్థానిక ఆసుపత్రిలో ఏ అవసరం ఉన్నా పరిష్కారానికి తన వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అయితే వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలని, తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. కాగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం మహిళలు కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చక్కటి సేవలు అందుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, నాయకులు మునగారి రాజు, నక్క రాములు గౌడ్, సమీర్ జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, గుండు లక్ష్మణ్, గుంటుకు శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామ డెంటల్ హాస్పిటల్ క్యాష్ లెస్ చికిత్సా సేవలను పోలీస్‌లు సద్వినియోగం చేసుకోవాలి : సిపి .అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు డెంటల్ కు సంబంధించిన సమస్యలు ఉంటే సిద్ధిపేట పట్టణం శివాజీ నగర్ లో ఉన్న రామ డెంటల్ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స చేయించుకోవాలని పోలీస్ కమీషనర్ అనురాధ సూచించారు. ఆరోగ్య భద్రత స్కీం ద్వారా క్యాస్ లెస్ ట్రీట్మెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, పోలీస్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాశమ్మ తల్లికి బోనాలు సమర్పణ

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ కాశమ్మ తల్లి బోనాలను ఆశాడమాసాన్ని పురస్కరించుకొని కాలనీవాసులందరు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట బోనాలను మాణిక్ ప్రభు మందిరం నుండి దుర్గభవాని మందిరం వరకు ఉత్సహంగా డప్పు చప్పుళ్లతో, పోతరాజుల విన్యాసాలతో, ఆటపాటలతో ఊరేగింపుతో నిర్వహించారు. తదుపరి కాశమ్మ కు మరియు మహంకాలమ్మకు బోనాలను సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిర్ ఓదెల రాజేశ్వరి -మాణిక్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మునిపల్లిసత్య నారాయణ, మాజీ కౌన్సిలర్లు గుండు రవి, కోవూరి శంకర్ గౌడ్, నాగరాజు గౌడ్, మాణిక్ ప్రభు ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, మన్నె విజయ్, బల్లెం భారతమ్మ, లక్ష్మయ్య,



యస్.కిరణ్, మనోహర్, వైద్యం పవన్, మన్నె వెంకటేశం, బల్లెం శిరీష-రాజేష్, ఎం. ప్రభు, అమృతం స్వామి, కె.రఘు, విశ్వేశ్వర్, ఎ. శ్రీధర్, వాదోని చంద్రశేఖర్, పి.విజయ్ కుమార్, ఎం.హరీష్, గాజుల కృష్ణ, భూషణం, బాబు, కె. శంకర్, ధనమ్మ, ఉషా, మున్నేమ్మ, ఎం.అంజమ్మ, నరేష్, ప్రవీణ్, గాండ్ల సత్యం, కిషన్ మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లా సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



మద్దూర్/మేజర్ న్యూస్ : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో జాలపల్లి గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో జాలపల్లి గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, బి ఆర్ ఎస్ మండల నాయకులు తాటికొండ కృష్ణమూర్తి, కోఆప్షన్ సభ్యులు పాలెపు సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు గొడుగు జంపన్న, గంగుల సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి కుమార్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం



మునిపల్లి మేజర్ న్యూస్ : 2025 సంవత్సరానికి సంబంధించి పీఆర్ టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మునిపల్లి మండలంలో మంగళవారం నాడు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభు ప్రారంభించారు. సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలని సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయులను ఆందోళనకి గురిచేస్తున్న సీపీస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఈ అంశాన్ని రాష్ట్రప్రభుత్వం కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉంచిందని, సీపీస్ రద్దు చేసి ఈ హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డిఏ లని విడుదల చేసి ఒకే విడతలో బకాయిలను చెల్లించాలని,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకి అందవలసిన ప్రయోజనాలు, మెడికల్ బిల్ లు,ఆర్జిత సెలవుల నగదు,జీపీఎస్ నగదు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు జమచేయాలని కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేసీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వర్క్ అడ్జస్ట్ మెంట్ విషయంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అనుసరిస్తున్న రేషియో ప్రకారం ప్రాథమిక పాఠశాలలలో విద్య కుంటుబడే అవకాశం ఉందని ప్రతి 15 మందికి పిల్లలకి ఒక టీచర్ ఉండేలా వర్క్ అడ్జస్ట్ మెంట్ చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలో ఒక పి ఎస్ హెచ్ ఎం పోస్ట్ ఉండేలా చూడాలని కోరారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి సురేందర్ లు మాట్లాడుతూ ఈ సంవత్సరం సభ్యత్వ నమోదుకు మంచి స్పందన లభిస్తుందని సభ్యత్వ నమోదుకు సహకరించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు మండల అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి సురేందర్ రాష్ట్ర నాయకులు ఉమేష్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి,వీరయ్య,వీరన్న,మండల నాయకులు భాస్కర్ రెడ్డి,సిద్దేశ్వర్, కిష్టయ్య,రాజు,కరుణాకర్ రెడ్డి,గోపాల్, రమణ,ఇతర నాయకులి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ

మేజర్ న్యూస్, నంగునూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పాలిసెట్ ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో మొదటి విడత సీటు పొందిన విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి ఫీజు రాయితీ ఇస్తుందని రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, పాలిసెట్-2025 కౌన్సెలింగ్ రాజగోపాలపేట హెల్ప్ లైన్ కేంద్రం సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, నవోదయ, సాంఘిక సంక్షేమ, తెలంగాణ మోడల్ స్కూల్, విద్యా శాఖచే నిర్వహించబడే రెసిడెన్షియల్ పాఠశాలలలో చదివిన అభ్యర్థులు, పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి అర్హులని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన ధృవీకరణ, అర్హత ప్రమాణాలకు లోబడి, సమీపంలోని టీజీ పాలిసెట్-2025 హెల్ప్ లైన్ సెంటర్ సంప్రదించి వివరాలను అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు. పాలిటెక్నిక్ కౌన్సెలింగ్ హాజరైన రసీదుతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన బోనాఫైడ్ సర్టిఫికెట్లతో హెల్ప్ లైన్ కేంద్రంలో ఈనెల 18వ తేదీలోగా అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. అప్డేట్ చేయించుకున్న అభ్యర్థులకు పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ వస్తుందని చెప్పారు.




## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

రామచంద్రాపురం: మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇక్రిసాట్ ముందు ఉన్న పారాగాన్ కంపెనీ వద్ద ఎండు గంజాయినీ కలిగి ఉన్న వ్యక్తిని రామచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు 8 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాదీనం చేసుకున్నారు. బీదర్ జిల్లా మన్నేఖలీ గ్రామానికి చెందిన ఖురేషి షబ్బీర్ అలీ (21) అనే నిందితుడిని అదుపులో తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గంజాయిని ఒరిస్సా నుండి తీసుకవచ్చి ఈ ప్రాంతం వారికీ విక్రయిస్తున్నడన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# పిఎస్ఎంఎల్ కాలనీలో ఘనంగా బోనాల ఊరేగింపు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మంగళవారం నాడు పట్టణంలోని పిఎస్ఎంఎల్ కాలనీలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించడం జరిగింది. మాజీ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో కాలనీలోని మహిళలు అమ్మవారికి బోనాలు ఊరేగింపుగా తీసుకెళ్లి మందిరంలో పూజలు నిర్వహించిన అనంతరం నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ పాల్గొన్నారు. బోనాల ఊరేగింపు ఆటపాటలతో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి పాటలతో బోనాలు కనుల పండగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎస్ఎంఎల్ కాలనీ మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

## : డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆనంద్



మద్దూర్ మేజర్ న్యూస్ : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హుస్నాబాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఆనంద్ అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికతనికి నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సిబ్బందికి సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో విష జ్వరాలు ప్రబలే అవకాశాలు ఉంటాయని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామాలలో హెల్త్ క్యాంపులో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రజిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా శివకోటి



మేజర్ న్యూస్, నంగునూరు: నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా కే శివకోటి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు, ఆయన నల్గొండ కోమటిరెడ్డి ప్రతీక్ మెమోరియల్ బాలుర జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేసి పదోన్నతి పై నంగునూరు జూనియర్ కళాశాలకు ప్రిన్సిపల్ గా రావడం జరిగింది, గత సంవత్సరం బి కిషన్ ప్రిన్సిపాల్ పదవి విరమణ పొందిన తర్వాత ఇంచార్జి ప్రిన్సిపాల్ గా చిన్న కోడూరు ప్రిన్సిపల్ కే శ్రీనివాస్ పని చేశారు, నూతనంగా వచ్చిన ప్రిన్సిపల్ శివకోటి కి కళాశాల సిబ్బంది ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, రిటైర్డ్ ప్రిన్సిపల్ బి కిషన్, అధ్యాపకులు జ్యోతి, భీమ్ రావు, భరత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో కలిసి వరదనీటి కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి





మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టినటువంటి వరద నీటి కాలువ నిర్మాణ పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో పరిసర ప్రాంత కాలనీలు ముంపుకు గురి కాకుండా వరదనీటి కాలువ పనుల ను చేపట్టడం జరుగుతుం దని, త్వరలోనే వరద నీటి కాలువ పనులను చేపట్టి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కార్పొరేటర్ శ్రీకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు,ఈఈ ఇందిరా బాయ్ ,డీఈ దుర్గా ప్రసాద్ ,ఏఈ సంతోష్, స్థానిక నాయకులు ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **న్యూ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్...** మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీకాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై,పలు సమస్యలపై ఇంజినీరింగ్,జలమండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పర్యటించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,న్యూ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో, డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు.

## బోనాల పండుగ నిర్వహణకు చెక్కుల పంపిణీ : చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బోనాల పండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కింద శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ని 92 దేవాలయాలకు రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు ప్రభుత్వం చెక్కుల రూపంలో అందజేసింది ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కార్యాలయంలో ఈఓ సత్యనారాయణ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ బోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయ నిర్వాహకులకు పండుగ నిర్వహణ నిమిత్తం చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలు నిర్వహించుకోవాలని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలంతా భక్తి శ్రద్ధలతో బోనాల పండుగను జరుపుకోవాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల స్థలాల్లోనే బసవతారక్ నగర్ వాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పేదల నివాసాల స్థలాల్లో బసవతారక నగర్ బస్తీ వాసులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి పరిధిలోని బసవతారక నగర్ బస్తీ వాసులు ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద ప్రజలు నివసిస్తున్న ప్రజలకు కావలసిన నివాస స్థలాన్ని ఇక్కడే ఇచ్చి వారికి ఇండ్లు కట్టుకునేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వామపక్ష పార్టీలు ఆధ్వర్యంలో అనునిత్యం పేదల పక్షాన పోరాటం నిర్వహిస్తూనే ఉన్నామని వారు గుర్తు చేశారు. పేదల పక్షాన అనునిత్యం పోరాటం చేసే ఎర్రజెండాను ప్రజల వద్దకు మరింత ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. బసవతారక నగర్ ప్రజలపై కొంతమంది పాలకపక్ష నాయకులు ప్రతిపక్ష నాయకులు వారిపై కపట ప్రేమ కురిపిస్తూ వారి ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఏ పార్టీ ఎవరి పక్షాన పోరాడుతారో గుర్తుంచుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ వామపక్ష సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.టి.కె. శ్రీదేవిని కలిసి కోరారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డా.టి.కె. శ్రీదేవిని కలిశారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాల నుండి అభివృద్ధికి వెనుకబడి ఉన్న దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు నాగులూరు డి.పోచంపల్లి, దుండిగల్ అలాగే లంబాడి తాండల అభివృద్ధి, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం డా.టి.కె. శ్రీదేవి సానుకూలంగా స్పందించి దుండిగల్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్, మాజీ సర్పంచ్ కావలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు ఆహ్వానం





ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. రానున్న 20 వతేదిన బోరబండలో జరుగు బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిధులుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తు కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ మంగళవారం మంత్రులకు, టీపీసీసీ అధ్యక్షులకు ఆహ్వాన కార్డులను అందజేశారు. ఈ మేరకు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ లకు వారి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాలని బాబా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు బండారి అశోక్, కాసుల మహేష్ గౌడ్, ఆనంద్, వెంకటేష్ , శంకర్ పాల్గొన్నారు.

## ప్రయాణికుల నమ్మకానికి నూతన ఆరంభం 'ట్రావ్‌ష్యూర్'

SOTC For Holidays.

గచ్చిబౌలి మేజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అనిశ్చితి పరిస్థితులు, విమాన సర్వీసుల రద్దు, యుద్ధముల వంటి పరిస్థితులు, గగనతల మూసివేతలు, రాజకీయ అశాంతి, అల్లర్లు వంటి ప్రయాణాలకు అంతరాయంగా మారుతున్న కారణాలతో ప్రజల్లో ప్రయాణాలపై భయభ్రాంతులు ఏర్పడుతున్న నేపథ్యంలో, వినియోగదారుల ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు థామస్ కుక్ (ఇండియా) లిమిటెడ్ మరియు దాని అనుబంధ సంస్థ ఎస్ఓటీసీ ట్రావెల్ సంయుక్తంగా 'ట్రావ్‌ష్యూర్' పేరుతో ఒక వినూత్న, సమగ్రమైన ట్రావెల్ భద్రతా కార్యక్రమాన్ని జూలై 15న హైదరాబాద్‌లో ప్రారంభించాయి ఈ కార్యక్రమం అంతర్జాతీయ మరియు దేశీయ గ్రూప్ హాలిడేస్‌పై వర్తించుతూ, అత్యవసర పరిస్థితులలో ప్రయాణికులకు పూర్తి ఆర్థిక రక్షణ, ఉచిత రీఫండ్, రీషెడ్యూలింగ్ సౌకర్యాలు, యుద్ధం లేదా యుద్ధోపమాన పరిస్థితుల వల్ల మారిన విమాన రూట్లపై ఖర్చులను భరించే భద్రతను, గమ్యస్థానంలో తలెత్తే హోటల్ ఖర్చులను భరించే భరోసాను, విదేశీ టూర్లలో వ్యక్తికి గరిష్ఠంగా 1500 డాలర్లు వరకు, దేశీయ టూర్లలో 25,000 వరకు ఖర్చుల రక్షణను కల్పిస్తూ, 24 గంటల కస్టమర్ సపోర్ట్‌తో పాటు అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిపుణుల సహాయం అందించనుంది ప్రయాణికుల భద్రత, శ్రేయస్సే తమకు అత్యంత ప్రాధాన్యత అన్న థామస్ కుక్ అధ్యక్షుడు రాజీవ్ కేల్, భద్రతపై పెరుగుతున్న శంకలనాల మధ్య ప్రయాణాలపై నమ్మకాన్ని తిరిగి కలిగించే నూతన ప్రక్రియగా ట్రావ్‌ష్యూర్‌ను అభివర్ణించగా, ఎస్ఓటీసీ ట్రావెల్ అధ్యక్షుడు నందకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం వినియోగదారులకు ఆర్థిక భద్రతను కలిగించి వారి కలల సెలవులను నిర్భయంగా అనుభవించేందుకు మార్గం సుగమం చేస్తుందని పేర్కొన్నారు.



విజిలెన్స్ అడిషనల్ ఎస్‌పి గా బాధ్యతలు స్వీకరించిన ఎం.సుదర్శన్, మంగళవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోనీ మేయర్ చాంబర్లో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మినీ మర్యాదపూర్వకంగా కలిశారు
**(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**

# పెండింగ్ పనులు త్వరిగతిన పూర్తి చేయాలి

## - నర్సింగ్ కాలేజ్, కేజీబీవీ, మహిళా పాలిటెక్నిక్ కళాశాలల పరిశీలన
## : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

అందోల్ మేజర్ న్యూస్: అభివృద్ధికి సంబంధించి పెండింగ్ పనులు పరిగతిన పూర్తి చేయాలని,అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ కేర్ హబ్ గా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ లో ఉన్న నర్సింగ్ కళాశాల, కేజీబీవీ పాఠశాల, మహిళా పాలిటెక్నిక్ కళాశాలలను ఆయన పరిశీలించారు. డబుల్ రోడ్డు పనులను పరిశీలించి పనులు వెంటనే పూర్తిచేయాలని కాంట్రాక్టర్కు సూచించాలని అధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులతో ఆధునికంగా నిర్మించిన డిజిటల్ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్, కిచెన్, విద్యార్థులకు అందిస్తున్న మెనూను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు, వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. అందోల్ నియోజకవర్గంలో అన్ని పాఠశాలలలో మౌలిక వసతులను సమకూర్చాతున్నామన్నారు. నర్సింగ్ కళాశాల వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను, కాంపౌండ్ వాల్ నిర్మాణ వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్ త్రిష, అందోల్ ఆర్డీవో పాండు, మున్సిపల్



కమిషనర్ రవీందర్, పాఠశాలల ప్రిన్సిపల్స్ జ్యోతి, వాణి, పద్మ మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్, ధనుంజయ రెడ్డి, హనుమాన్లు, సత్యం, కాలేదు, జి షాన్ తదితరులు ఉన్నారు.

# జోగిపేటలో ఘనంగా బోనాల పండగ



అందోల్ మేజర్ న్యూస్: ఆషాడమాసం సందర్భంగా జోగిపేట పట్టణంలోని పలు కాలనీల్లో బోనాల పండుగను మంగళవారం ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని తూర్పు గౌని ముదిరాజ్ సంఘం వద్ద అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో బోనాలు తీశారు. స్థానిక ముదిరాజ్ సంఘం నుంచి మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని పోతురాజుల నృత్యాలు, బ్యాండు మేళాలలు, డోలు వాయిద్యాలతో ముందుకు కదిలారు. బోనాల ఊరేగింపును చిట్టిబాబు ప్రారంభించారు. ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా సెలవులు పాటించాయి. మహిళలు ఇంటికోక బోనం చోప్పున ఊరేగింపుగా తీసుకొచ్చి పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. డోలు చప్పుళ్ల మధ్య పోతురాజుల నృత్యాలు పలువురిని అకట్టుకున్నాయి. పోచమ్మ దేవాలయంలో చిట్టిబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం తూర్పు గౌని ముదిరాజ్ సంఘం, రాజరాజేశ్వరి దేవాలయం నుంచి మహంకాళీ మాత ఊరేగింపును చేపట్టారు. రాజరాజేశ్వరీ దేవాలయం, ముదిరాజ్ సంఘం భవనంలో వేర్వరుగా ఏర్పాటు చేసిన మహంకాళీ మాతకు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా ఆలంకరించిన బండ్లపై అమ్మవారి ప్రతిమను ఉంచి, డీజే సౌండ్, డోలు చప్పుళ్లు, బ్యాండ్ మేళాలతో పోతురాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో అమ్మవారి ఊరేగింపును పోచమ్మ దేవాలయం వరకు కొనసాగించారు.

# చేర్యాల డివిజన్ అంశంపై సీపీఐ మహాసభలో తీర్మానం చేస్తాం

## - నేడు హుస్నాబాద్ లో సీపీఐ జిల్లా మహాసభలు - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
## - సభ జయప్రదానికై చేర్యాలలో విస్తృత ప్రచారం

చేర్యాల : 16న నేడు హుస్నాబాద్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సిద్దిపేట జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పట్టణంలోని కార్మిక, కర్షకులు, మేధావులకు కరపత్రం అందజేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహా సభలు నిర్వహించి, తద్వారా నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 16న నేడు బుధవారం హుస్నాబాద్ లో జరిగే జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభల్లో చేర్యాల ప్రాంతం ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్



అంశంపై తీర్మానం ప్రవేశపెట్టి భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సభలకు సిపిఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిరాం భద్రయ్య, పొన్నభాగ్య, జింకల బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్ తరలి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు



జిన్నారం మేజర్ న్యూస్:బీసీల ఐక్యత వర్ధిల్లాలని జిన్నారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్ అన్నారు.మంగళవారం పటన్ చెరు టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం నుంచి పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున చలో ఇందిరాపార్క్ కార్యక్రమానికి తరలి వెళ్లారు. 42% శాతం బీసీ డిక్లరేషన్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జై తెలంగాణ బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ గులాబీ కండువాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన బీటీ రోడ్డు

మద్దూర్/మేజర్ న్యూస్ : గత ఐదు సంవత్సరాల క్రితం తరచుగా కురిసిన వర్షాలకుమద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామం నుండి ఉప్పరొని గడ్డ గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు వరద నీటికి ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా మారిన అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. గత ఐదు సంవత్సరాలలో అనేకసార్లు వల్లంపట్ల గ్రామ సర్పంచ్ మట్టి పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ ప్రతి సంవత్సరం కురిసే వర్షాలకు నేటి ప్రవాహం అధికం కావడంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో అనేక మార్లు వాహనదారులు ధ్వంసమైన రోడ్డు గుంతలో పడి అనేక ప్రమాదాలు జరిగాయి. సోమవారం రాత్రి ఓ రైతు వ్యవసాయ భావి వద్ద పనులు ముగించుకుని ట్రాక్టర్ తీసుకొని ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఆ గుంతలో పడి ప్రమాదానికి గురైంది. గ్రామస్తులు జెసిబి సహాయంతో ట్రాక్టర్ను బయటకు తీయించారు. నిత్యం వల్లంపట్ల గ్రామం నుండి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే రైతులు గ్రామం నుండి ఉప్పరోని గడ్డ పోతారం తరిగొప్పుల నర్మెట్ట మండలాలకు వెళ్లి పనులు చేసుకునే వాహనదారులు ఈ రోడ్డు వెంట వెళ్లి అనేక ప్రమాదాలు జరిగి



తీవ్ర గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ఉన్న త అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమత్తు పనులు చేపట్టి వాహనదారులను రైతులను ప్రమాదాల భారీ నుండి కాపాడాలని వల్లంపట్ల వివిధ గ్రామాల ప్రజలు రైతులు వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

# గుండ్రెడ్డి పల్లి లో వనమహోత్సవం

## ముఖ్య అతిథిగా జడ్పీ సీఈవో ఎల్లయ్య

తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం గుండ్రెడ్డి పల్లి గ్రామంలో



మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, గుండ్రెడ్డిపల్లి శివారులో వన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పి సీఈవో ఎల్లయ్య, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ ఓం ప్రకాష్, బీట్ ఆఫీసర్ చిరంజీవి, ఎమ్మార్వో శ్రీనివాస్, తాజా మాజీ నాయకులు పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన ఎంపీడీవో సంగ్రామ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పనులను మంగళవారం నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండలంలోని వివిధ గ్రామాలు బాచేపల్లి రామ్ రెడ్డి పేట్ బల్కం చల్కతాండ నాగోనీ కుంటి తండా లలోని లబ్ధిదారులను కలసి త్వరగా బేస్మెంట్ పనులు పూర్తి చేసుకోవాలని పూర్తిస్థాయిలో బేస్మెంట్ పనిచేసినట్లు అయితే వారికి మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు అకౌంట్లో జమ చేయ పడుతుందని ఎంపీడీవో సంగ్రామ్ మంగళవారం లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

